# అమెరికాలో రుబ్బురోలూ కందిపచ్చడీ!




-జె.యు.బి.వి.ప్రసాద్



అది రోకరాయి.
ఎక్కడో కొండల్లో
కొండగా, బండగా బతికేస్తూ
వుంటుంది. ఎవరో అనామకుడు
పొట్టకూటికోసం దాన్ని రోలుగా మలుస్తాడు.
ప్రాణంలేని వస్తువుగా మనింటికి చేరుతుంది. మన
సరదాలు, కష్టాలు, కన్నీళ్లు అన్నీకూడా ఆ రాయి మౌనంగా
చూస్తూ వుంటుంది. దానిది రాతిగుండె అయినా వెన్నెలాంటి రుచుల్ని అందిస్తుంది.
కాలం తెచ్చే మార్పులన్నింటికీ సజీవసాక్ష్యమైన రోలు నేడు కనుమరుగవుతోంది. మిక్సీలు, గ్రైండర్లు
దాన్ని తరిమేశాయి. నగరాలు, పట్టణాల్లోంచి మాయమైపోతున్నా, ఇంకా పేదపల్లెలు మాత్రం రోలుని
తమ గుండెల్లో దాచుకుంటున్నాయి.

ఇక్కడ ప్రచురిస్తున్న రెండు కథలు రోలుకి సంబంధించినవే. అరిగే రామారావు రాసిన 'మా
ఇంటిరోలు' కథలో తన జీవితంలోని సంఘటనలన్నింటినీ ఒక ఇల్లాలు రోలు జ్ఞాపకాల్లో
వెతుక్కుంటుంది.

అమెరికాలోని ఆంధ్రుడు జె.యు.బి.వి
ప్రసాద్‌రాసిన 'అమెరికాలో రుబ్బురోలూ
కందిపచ్చడి!' కథలో అమెరికాలో రోట్లో
రుబ్బిన కందిపచ్చడి తినడానికి ఒక
గృహస్థుపడిన అవస్థలు సరదాగా
అనిపిస్తాయి. ఒకే
''కథావస్తువు'' చుట్టూ
తిరిగిన యీ రెండు
కథలనూ ఒకే చోట
మా పాఠకులకు
అందిస్తున్నాం. మన
సంస్కృతితో ముడిపడివున్న
ఎన్నింటినో చివరికి మనం
కథావస్తువుల్లోనే
వెతుక్కోవాలేమో!



శనివారం మధ్యాహ్నం పూట.

సుష్టుగా మా వరలక్ష్మి చేసిన వంట బాగా మింగి, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి కథల పుస్తకం తీసుకుని సోఫాలో నడుం వాల్చాను. అలా అలా చదువుతూ ఒక కునుకు తీద్దామని నా ప్లాను. కనీసం వారం చివరలోనన్నా కాస్త మధ్యాహ్నం నిద్ర పోకపోతే ఇంకెందుకమ్మా బతకడం! మా మేనమామ కొడుకులైతే మరీనూ! శనాదివారాల్లో మధ్యాహ్న భోజనం అవగానే ఠక్కున మంచం ఎక్కేస్తారు. పక్కనే బిల్ గేట్సున్నా సరే, వై.యెస్. రాజశేఖరరెడ్డున్నా సరే!!

"మీరు కాసేపు మా ఆవిడతోటో, పిల్లలతోటో మాట్లాడుతూ వుండండి. ఇప్పుడే లేస్తా" అని చెప్పి ఒక రెండు గంటలసేపు సుఖంగా నిద్రోయేవారు.

అందుకే ఆ టైంలో వాళ్ళింటికెళ్ళడం బొత్తిగా కిట్టేది కాదు నాకు. అది వేరే కథ.

"యావజ్జీవం హోష్యామి" అన్న శ్రీపాద వారి కథ చదవడం మొదలుపెట్టాను.

"ఇలా యెసట్లో బియ్యం పోసేసి అలా కంది పప్పు రుబ్బితే యెవరయినా వద్దంటారా?" అన్న కథానాయకుడి మాటలు చదవగానే మనసంతా రుబ్బురోలు మీదకి పోయింది.

చాలాదిగులేసింది. ఎన్ని మాయదారి డాలర్లు సంపాదించుకుంటే మాత్రం ఏం లాభం? ఎంత కార్లలో టింగురంగా అంటూ తిరిగితే మాత్రం ఏం ప్రయోజనం, ఇంట్లో రుబ్బురోలు లేకపోయాక!? ఇదీ ఒక బతుకేనా! హూ!

చిన్నప్పుడు రుబ్బురోట్లో చేసుకున్న కందిపచ్చడీ, కొబ్బరి పచ్చడీ గుర్తొచ్చాయి. ఈ దరిద్రపు ఎలెక్ట్రిక్ గ్రైండర్లలో చేసుకునే పచ్చళ్ళు ఏం బాగుండేడుస్తాయి? రుబ్బు రోట్లో రుబ్బిన పచ్చడే పచ్చడి.

"గుండమ్మ కథ" సినిమాలో యన్టీ రామారావు పాట పాడుతూ పిండి రుబ్బుతుంటే, పాటా, నటనా చూడకుండా ఆ రుబ్బురోలునే తన్మయత్వంతో చూసేవాడిని. బయటికి వుబికుబికి వస్తున్న పిండిని చూస్తే వాటితో చేసే మృదువైన దోశలు గుర్తొచ్చేవి.

రుబ్బురోలు లేకపోతే జీవితం వృధా అనే నిర్ణయానికొచ్చేశాను.

ఇండియాలో వున్న ఒక స్నేహితుడితో ఫోనులో మాట్లాడుతున్నప్పుడు నా రుబ్బురోలు గోడు వెళ్ళబోసుకున్నాను.

"అమెరికాలో వుంటూ, బాగా డబ్బు సంపాదించుకుంటూ బలిసివున్నావు నువ్వు. నీకిలాంటి కోరికలు రావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. ఇండియాలో వున్నంతకాలమూ రుబ్బురోలుని తిట్టి, సుమిత్ వాళ్ళ మిక్సీ వెనక పడి చచ్చావు. ఇప్పుడు అవన్నీ పెట్టుకుని రుబ్బురోలు కోసం కొట్టుకు చస్తున్నావు. ఏదయితే లేదో దానిమీదే తపన అంతా! ఒక రుబ్బురోలు సంపాదించి, రోజూ పిండి రుబ్బుతూ కూర్చో. కాస్త వంటి బలుపన్నా తగ్గుతుంది" అంటూ తిట్టిన తిట్టే తిరిగి తిరిగి తిడ్తూ తిట్టాడు.

స్నేహితుడు కూడా శత్రువు అయిపోతాడంటే ఇదేనన్న మాట. వాడి తిట్లన్నీ ఈ చెవితో విని, ఆ చెవితో వదిలేశాను. రుబ్బురోలు మాత్రం బుర్రలో వుండిపోయింది.

మా వూళ్ళోనే నాలుగు సందుల అవతల మా చిన్నబావ వుంటాడు తన కుటుంబంతో. చిన్నబావ అంటే మా మేనమామ రెండో కొడుకు. నాకంటే వయసులో యేడేళ్ళు చిన్న. అయినా, 'బావా' అంటే 'బావా' అనే పిలుచుకుంటాము.

ఆ క్షణంలో మా చిన్నబావ నాకంటికి చక్రం పట్టుకున్న శ్రీకృష్ణుడిలా అనిపించాడు. ఎటొచ్చీ పొట్టి శ్రీకృష్ణుడనుకోండీ! నేనో రెండంగుళాలు పొడుగని నాకు కాస్త బడాయి!

మా చిన్నబావకి పట్టుదల కాస్త ఎక్కువ. అలాగే బుద్ధులూ గట్టివే. మా చిన్నబావ తెలివితేటల గురించి మా మేనమామ చిన్నప్పుడో కథ చెప్పేవాడు.

బందర్లో వుండే రోజుల్లో ఆరేళ్ళ వయసుండగా ఒకరోజు మా చిన్నబావ పొద్దున్నే చద్దన్నం మింగి, దొడ్లో జామ చెట్టెక్కి ఆడుతున్నాడుట. మా మామయ్య ఆ టైంలో అలా బజారెళ్ళాడుట. ఆ కథంతా నాకు తెలుసు కాబట్టి, "అట", "అట"లు లేకుండా చెప్పేస్తాను.

"అమెరికాలో వుంటూ, బాగా డబ్బు సంపాదించుకుంటూ బలిసివున్నావు నువ్వు. నీకిలాంటి కోరికలు రావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. ఇండియాలో వున్నంతకాలమూ రుబ్బురోలుని తిట్టి, సుమిత్ వాళ్ళ మిక్సీ వెనక పడి చచ్చావు. ఇప్పుడు అవన్నీ పెట్టుకుని రుబ్బురోలు కోసం కొట్టుకు చస్తున్నావు. ఏదయితే లేదో దానిమీదే తపన అంతా! ఒక రుబ్బురోలు సంపాదించి, రోజూ పిండి రుబ్బుతూ కూర్చో. కాస్త వంటి బలుపన్నా తగ్గుతుంది" అంటూ తిట్టిన తిట్టే తిరిగి తిరిగి తిడ్తూ తిట్టాడు.

అంతలో మా చిన్నబావా వాళ్ళమ్మమ్మ ఆ చెట్టు కిందకి వచ్చింది.

"తినడం అయిందీ, ఇక గంతులు! అలా చెట్లెక్కితే కిందపడి కాళ్ళిరుగుతాయి. కిందకి దిగరా వెధవా!" అని తిట్టిందావిడ మా చిన్నబావని.

చిన్నప్పుడు 'అగ్గిగాడ'ని మా చిన్నబావకి ఇంకో పేరు.

అంతే! ఆరేళ్ళ మా అగ్గిబావకి ఉగ్రం వచ్చేసింది. ఆ జామచెట్టు కొమ్మ మీంచి హనుమంతుడిలా వాళ్ళమ్మమ్మ మీదకి ఒక్క దూకు దుంకాడు. ఆవిడ వాడిని తట్టుకోలేక కిందపడిపోయింది. ఈలోపల ఇంట్లోంచి మా అత్తయ్యా వాళ్ళు వచ్చి, పిల్లాడిని ఇవతలకి లాగారు.

పిల్లల్ని కొట్టడానికి ఇంట్లో ఎవరికీ పర్మిషన్ లేదు. ఏదన్నా విషయం జరిగితే, ఎంక్వైరీ జరిపి, మా మామయ్యే శిక్షలు విధించేవాడు. ఆ శిక్షల్లో పిల్లల్ని కొట్టడం ఎప్పుడూ లేదు.

అందువల్ల ఎవరికీ మా చిన్నబావని కొట్టడానికి దమ్ములేకుండా పోయాయి. వాళ్ళమ్మమ్మ మూలుగుతూ ఓ మూల కూర్చుంది. మిగిలిన వాళ్ళు మా చిన్నబావ మీద ఒక ఛార్జిషీటు తయారుచేశారు నోటిమాటల్లో. మా మామయ్య ఇంటికి రాగానే కేసు సబ్మిట్ చేద్దామని కంకణం కట్టుకున్నారు.

అప్పుడేమో మా చిన్నబావ గుండెల్లో రాయి పడింది.

వీళ్ళు ఎలాగన్నా తనని కష్టాల్లో పడేస్తారని మా చిన్నబావకి నమ్మకం కలిగేసింది.

వెంటనే ఇంట్లోంచి బయటికి వెళ్ళిపోయి సందు మొగలో వాళ్ళ నాన్న కోసం కాపేశాడు.

మా మామయ్య వస్తూ వుండగా దారిలోనే పట్టేసుకున్నాడు.

"నాన్నా, నాన్నా! నువ్వు నాకో వరం ఇవ్వాలి!" అని సీరియస్‌గా అడిగాడు ముందరి కాళ్ళకు బంధాలేస్తూ.

ఆరేళ్ళ పిల్లాడు అలా ముద్దుగా అడిగేటప్పటికి మా మామయ్యకి ఎంతో ప్రేమ కలిగింది. మళ్ళీ కొన్నాళ్ళు తను ప్రాక్టీసు చేసిన లా గుర్తొచ్చింది.

"ఏం జరిగిందిరా అసలు?" అనడిగాడు ఆరా తీస్తూ.

"ఆ సంగతులన్నీ తర్వాత. ముందర నాకో వరం ఇయ్యి!" అని మొండికేశాడు.

ఇంక మా మామయ్య ముద్దు ఆపుకోలేక, "సరేరా! వరం ఇచ్చాను. ఇప్పుడు చెప్పు సంగతి!" అన్నాడు నవ్వుతూ.

"ఇంటికెళ్ళాక అమ్మా వాళ్ళు నామీద ఏవో చెప్తారు నీకు. నువ్వు అవేమీ నమ్మమాక. నాకు అభయం ఇయ్యి!" అన్నాడు మా చిన్నబావ.

నవ్వుతూ ఇంటికి పిల్లాడిని తీసుకెళ్ళాక, మా చిన్నబావ చేసిన ఆగడం గురించి మా అత్తయ్య కంప్లైంట్ చెయ్యగా తెలిసింది.

"వీడినేమీ అనలేన్రా! వీడికి వరం ఇచ్చేశాను!" అని జడ్జిమెంటిచ్చాడు.

ఆవిధంగా మా చిన్నబావ తెలివిగా ఇబ్బంది నించీ తప్పించుకున్నాడు.

ఈ కథ విన్నప్పటినుంచీ నాకు మా చిన్నబావంటే అభిమానం పెరిగిపోయింది. పెద్దయిన ఇన్నాళ్ళకి ఇద్దరం ఒకే వూళ్ళో వుండటం మొదలుపెట్టాము.

"పొట్టివాడి బుర్రలో పుట్టెడు బుద్ధులు" అన్న సామెత మా చిన్నబావ గురించే రాశారని నా నమ్మకం.

నాకన్నా యేడేళ్ళు చిన్నయినా నన్నే గారం చేస్తాడు మా చిన్నబావ.

"బావా! ఏం చేస్తున్నావూ?" అంటూ ఫోనులో సంభాషణకుపక్రమించాను.

"ఇప్పుడే మా ఆవిడ చేసిన అద్భుతమైన వంట తిని నడుం వాలుద్దామనుకుంటుండగా ఇదిగో నీ ఫోను వచ్చింది" అన్నాడు ఆవలిస్తూ.

రోజులో మా చిన్నబావ కొచ్చినన్ని ఆవలింతలు ఎవరికీ రావంటే అతిశయం కాదు. గిన్నిస్ బుక్‌లో ఎక్కించొచ్చు. కనీసం లింకా వాళ్ళ బుక్కులోనన్నా!

వాళ్ళ ఆఫీసు మీటింగుల్లో మిలియన్ల డాలర్లు ఆదా చేసే అయిడియాలు కూడా ఆవలిస్తూనే చెప్తాడుట. దాంతో మా చిన్నబావ ఆవలింతలకి ఈ అమెరికన్లు అలవాటుపడిపోయి, అతని ఆలోచనలకి పెద్ద అవార్డు కూడా ఇచ్చేశారుట.

అప్పటికి నా నిద్ర ప్లాను ఎగిరిపోయింది.

"ఎప్పుడూ పాడు నిద్రే నీకు!" ఆక్షేపించాను గురువింద గింజలాగా.

"బావా! ఇంకో పావుగంట టైం వుంది నాకు శయనాగారంలోకి వెళ్ళడానికి. తొందరగా చెప్పు మరి!" అన్నాడు మళ్ళీ ఆవలిస్తూ.

"నాకు రుబ్బురోలు కావాలి! అందులో కందిపచ్చడి చేసుకోవాలి!" అన్నాను కాస్త గారంగా.

మా చిన్నబావ నా కోరిక అర్థం చేసుకున్నాడు. నన్నేమీ వెక్కిరించలేదు. అందుకేగా మా చిన్నబావంటే నాకంత ఇష్టం!

"ఇప్పటికిప్పుడు రుబ్బురోలంటే ఎక్కడనించీ వస్తుంది? ఇప్పుడేగా చెప్పావు! కనుక్కుందాం! న్యూజెర్సీ వేపు రుబ్బురోళ్ళుంటాయని ఎవరో అనగా విన్నాను. ఫోను చేసి కనుక్కుంటానులే?" అన్నాడు.

ఈసారి ఫోనుకి చెయ్యి అడ్డంపెట్టినట్టున్నాడు. ఆవలింత వినబడలేదు.

"అదేం కాదు! నాకిప్పుడే రుబ్బురోలు కావాలి!" అన్నాను మొండిగా.

"నీ కంగారు సంతకెళ్ళా! ఇప్పటికిప్పుడు రుబ్బురోలు ఎక్కడినించొస్తుందబ్బాయీ!" కాసేపు నిద్రపోయి, మంచి అయిడియాలు చేస్తానుగా!" అన్నాడు సానునయంగా.

ఆ టైంలో జార్జిబుష్ వచ్చి అడిగినా పట్టించుకునే స్థితిలో లేడు.

"సరే పడుకో! నీ పాపిష్టి నిద్రా, నువ్వూను! నా పాట్లేవో నేను పడతానులే!" అని చదునువుగా విసుక్కుంటూ ఫోను పెట్టేశాను.

నేను ఫోనులో మాట్లాడుతున్నంత సేపూ వరలక్ష్మి గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. రుబ్బురోలనే రాజధానీ ఎక్స్‌ప్రెస్ వరలక్ష్మి గుండెల్లో పరిగెత్తింది మళ్ళీ ఇంకోసారి.

"ఏమిటీ రుబ్బురోలంటున్నారూ?" అని అడిగింది ఆరాగా.

"ఓ కథ చదువుతూ వుంటే రుబ్బురోలు గుర్తొచ్చింది. ఇప్పుడు రుబ్బురోలు ఎలాగన్నా కొనుక్కుని అందులో కందిపచ్చడి చేసుకోవాలి!" అన్నాను పట్టుదలగా.

"మరా పచ్చడి ఎవరు రుబ్బుతారుటా?" మరింత ఆరాగా అడిగింది. వరలక్ష్మి బాధ అర్థం అయింది నాకు. ఈ రుబ్బురోలు వచ్చి తన నెత్తిన పడుతుందని వరలక్ష్మి బాధ.

"నేను రుబ్బుకుంటాను. నాకు వచ్చు రుబ్బటం. అయినా రోజూ రుబ్బుకోము కదా! ఏ వారానికొకసారో, రెండు వారాలకొకసారో! అంతే!" వివరించాను సామరస్యంగా.

"ఇప్పుడిలాగే అంటారు. మళ్ళీ సగం రుబ్బినలగలేదని తిట్టుకుంటూ నా మొహాన వదిలేస్తారు. మీవన్నీ ఆరంభశూరత్వాలే! ఇదిగో! ఇప్పుడే చెప్తున్నాను. మీరు రుబ్బురోలే తెచ్చుంటారో, రోడ్డురోలరే తెచ్చుంటారో మీ ఇష్టం. ఆ రుబ్బుడు కార్యక్రమం మాత్రం నావల్ల కాదు. అంత సరదాగా వుంది కాబట్టి ఆ గోల మీరే చూసుకోండి. ఆ పని గానీ నాకంటగట్టేరో, మర్యాద వుండదు మీకు!" అని రుసరుసలాడ్తూ ఝాడించేసింది.

వరలక్ష్మి అన్నవన్నీ నిజాలే! బోలెడన్నిసార్లు ఎగురుకుంటూ, సంబరపడుతూ రకరకాల కార్యక్రమాలు మొదలుపెట్టడం, సగం అయ్యాక విసుగొచ్చి, నన్ను నేను తిట్టుకుంటూ, దారిలో వున్న వాళ్ళని తిట్టుకుంటూ లేచిపోవడం, ఆ మిగిలిన పనంతా వరలక్ష్మి నెత్తిమీద పడటం, అన్నీ జరిగాయి. కుక్కిన పేనల్లే అన్ని సూటీ, పోటీ మాటలూ భరించాను. తప్పు మనది కదా!

"అది కాదోయ్! ఈ రుబ్బురోలు కార్యక్రమం నీకు వదలనని వాగ్దానం చేస్తున్నాను" అన్నాను మంచిగా.

అపనమ్మకంగా చూసింది వరలక్ష్మి నావేపు. ఎలాగూ ఆ రుబ్బురోలు సంపాదించడం నేను మాననని తనకి తెలుసు. అందుకని నేను వేసిన ఒట్టుని నమ్మడానికి ప్రయత్నిస్తూ అక్కడనించీ వెళ్ళిపోయింది. మనసులో నన్ను తిట్టుకుంటోందని నాకు నమ్మకమే!

కానీ రుబ్బురోలు హడావుడిలో అటువంటి అల్ప విషయాలు పట్టించుకోదల్చుకోలేదు నేను.

కాస్సేపు ఆలోచించి శ్రీలతగారికి ఫోను చేశాను.

శ్రీలతగారు మా ఫ్యామిలీ ఫ్రెండు. ఆవిడా, వాళ్ళాయనా చాలా సరదాగా, ఇష్టంగా వుంటారు మాతో. వాళ్ళ పిల్లలూ, మా అమ్మాయీ ఒకే డాన్సు స్కూలుకి వెళ్ళేవారు. దానివల్ల తరచూ రకరకాల కార్యక్రమాల్లో కలుసుకుంటూ, అప్పుడప్పుడూ ఒకళ్ళింట్లో ఒకళ్ళం కలుస్తూ వుండేవాళ్ళం.

ఇండియానించీ కొత్తావకాయ వచ్చినప్పుడల్లా, మమ్మల్ని భోజనాలకి పిలిచి, "గణపతికి ఆవకాయ సమర్పయామి" అనే వారావిడ.

కొంచెం పెద్ద పొట్టతో కాస్త గణపతిలాగే వుంటాను నేను మరి.

"ఎలా వున్నారండీ! కులాసాగా వున్నారా?" గట్టిగా నవ్వుతూ పలకరించారావిడ ఫోనులో.

"లేదండీ! పెద్ద కష్టం వచ్చిపడింది" అన్నాను వీలైనంత జాలిగా.

"అయ్యో పాపం! ఏమయింది మీకు? మీ ఆవిడ రాత్రివంట మిమ్మల్ని చెయ్యమన్నారా? లేక మీరడిగిన 'వుప్పుడు పిండి - పులిహోర' చెయ్యనన్నారా" గలగలా నవ్వుతూ అడిగారావిడ.

నా కష్టాల స్థాయి శ్రీలతగారికి బాగా తెలుసు మరి!

"అది కాదండీ! ఇవాళొక కథ చదువుతుంటే రుబ్బురోలు గుర్తొచ్చింది. ఇన్నున్నాయి గానీ ఇంట్లో రుబ్బురోలు లేదు. వాషింగ్టను శ్రీదేవిగారు ఇండియానించి వచ్చేటప్పుడు 'మిధునం' కథల పుస్తకం, కంచు మరచెంబూ తెస్తానన్నారు. రుబ్బురోలు తేవడం ఆవిడ వల్ల అవదు మరి. నాకేమో రుబ్బు రోట్లో కందిపచ్చడి చేసుకుని తినాలని ఒకటే కోరిక. రుబ్బురోలు ఎక్కడ దొరుకుతుందో చెప్పి పుణ్యం కట్టుకోండీ! చచ్చి మీ కడుపున పుట్టి మీ రుణం తీర్చుకుంటానూ!" బతిమాలుతూ అడిగాను.

నేను చెప్పినదంతా విని ఆవిడ విరగబడి నవ్వారు. పక్కనే వున్న వాళ్ళాయనకి చెప్పి మళ్ళీ నవ్వారు.

"నవ్వండమ్మా బాగా! రేపెప్పుడో రుబ్బురోలు సంపాదించి, కందిపచ్చడి చేసి, మిమ్మల్ని భోయనాలకి పిలిచినప్పుడు మీరే మెచ్చుకుంటారు!" అన్నాను కాస్త వుడుక్కుంటూ.

"అదికాదండీ! రుబ్బురోలు దగ్గర కూర్చుని ఎవరు రుబ్బుతారు? నేనైతే రుబ్బురోలు దగ్గర కూర్చోలేను. మీ ఆవిడా కూర్చోలేదు కదా?" అన్నారు కాస్త నవ్వాపి.

"మీరందరూ కూర్చోవడం ఎందుకు? నాకొచ్చు



## గూఢచార సెల్‌ఫోన్లు!!!

మొగుళ్లను అనుమానించే అతివలకు ఓ శుభవార్త. ఇక మీరు మీ అనుమానాలు సబబా బేసబబా అని సంశయించవలసిన పనిలేదు. జేమ్స్‌బాండ్ లెవెల్లో మీరు మీ అయనమీద నిఘాపెట్టవచ్చు. అదీ ఓ సెల్‌ఫోన్ సాయంతో!!! ఈసెల్‌ఫోన్‌కు చాలా సూక్ష్మమైన మైక్రోఫోన్ ఒకటి అమర్చి వుంటుంది. మన దగ్గరున్న ఫోన్ సాయంతో దీనికి ఒక రహస్య సంకేతం పంపగానే అది పనిచేయడం ఆరంభిస్తుంది. దాని సాయంతో ఆ ఫోన్ ఆసామి మాటాడే విషయాలన్నీ మనం ఇంట్లో కూచునే వినవచ్చు. ఈ మైక్రోఫోన్ అమర్చిన సెల్‌ఫోన్ మనకు కావాలంటే మరి కొంచెం కరుసవుద్ది. పెద్ద మొత్తమేంగాదు. జస్ట్ 17 వేల నుంచి 1.70 లక్షల వరకు మాత్రమే. అన్నట్టు ఈ సదుపాయం భార్యలకు మాత్రమేకాదు. పెళ్లాలను అనుమానించే పురుష పుంగవులకు కూడా. సిబ్బంది సరిగా పని చేస్తున్నారో లేదోనని సంశయించే సందేహ మూర్తులకు కూడా ఈ ఫోన్ ఓ వరప్రసాదిని.

కందిపచ్చడి రుబ్బడం. నేను చక్కగా రుబ్బురోలు దగ్గర పీటేసుకుని, గణేశకొత్వం పాడుకుంటూ రుబ్బే స్తాను'' మొహం చేటంత చేసుకుని చెప్పాను.

''మరే! అలాగన్నారు బాగుంది. నిజమే! నిన్న రాత్రి గ్రైండర్లో కందిపచ్చడి వేశాను. చేసినప్పుడు బాగానే వుంది. అన్నాలకి కూర్చునేటప్పటికి రాయిలాగా తయారయింది!'' అన్నారావిడ కాస్త విచారంగా.

అంతే విజృంభించేశాను నేను.

''మరందుకే రుబ్బురోలు సంగతి చెప్పాను. రోట్లో పచ్చడయితే అలా అవదు మరి. అంతేకాక ఎంతో రుచిగా వుంటుంది కూడా! రుబ్బురోలు ఎక్కడ దొరుకుతుందో చెప్పండి. వెంటనే వెళ్ళి తెచ్చే సుకుంటాను. రాత్రికి మిమ్మల్ని కందిపచ్చడి భోయ నాలకి పిలుస్తాను'' అన్నాను గబగబా.

''అలాగే! అయితే మేం ఇప్పటినుంచే తిళ్ళు మానేస్తాం లెండి. అది సరేగానీ భారత్ బజారులో రుబ్బురోళ్ళు వున్నాయని మా ఫ్రెండన్నారు. వెళ్ళి చూడండి!''

వెంటనే ఫోను పెట్టేసి కారులో బయలుదేరాను.

''లేడికి లేచిందే పరుగు! తెలుసుకోగానే తాత పెళ్ళే!'' అంటూ వరలక్ష్మి వెనకాల రాగాలు తీయడం నా చెవిలో పడింది.

అయినా కర్తవ్య పరాయణుడినై భారత్ బజార్ వేపు సాగిపోయాను. ఆ ఇండియన్ షాపు నడిపేది నార్త్ ఇండియన్స్. వాళ్ళకి తెలుగు రాదు మరి! రుబ్బురోలూ, పాత్రమూ, పచ్చడిబండా అంటే వాళ్ళకి అర్థం కావు. ఆ పదాలని ఇంగ్లీషులో గానీ, హిందీలోగానీ కరెక్టుగా ఏమంటారో నాకు తెలీదు. అవడానికి హిందీ భాషాప్రవీణ అయినా పాత్రాన్ని ఏమంటారో తెలియక సిగ్గేసింది కాస్త. రోలుని ఏదో అంటారుగానీ మర్చిపోయాను. పచ్చడిబండని ఏమంటారో కూడా తెలియదు. ఆ షాప్‌కి వెళ్ళగానే అక్కడ పనిచేసే 'మహా' అని తెలుసున్నాయన కని పించాడు. వెంటనే ఆయన దగ్గరికి వెళ్ళి అడిగాను.

''చేతుల్తో రుబ్బుకోవడానికి రాయితో చేసిన గ్రైండర్ వుందా?''

''మాన్యువల్ ఆర్ ఎలక్ట్రిక్?'' అడిగాడు.

చేతుల్తో అంటే మళ్ళీ అలా అడుగుతారేమిటీ అని ఆశ్చర్యం వేసింది.

''మాన్యువల్ గ్రైండర్! చేత్తో రుబ్బుతాము!'' అని రుబ్బుతున్నట్టు యాక్షన్ చేసి చూపించాను.

ఉన్న కాస్త భరతనాట్య విజ్ఞానమూ ఇక్కడ వుప యోగపడింది.

''ఓ అదా! అదిగో ఆ నాలుగో వరసలో వుంది వెళ్ళి చూడు!'' చెప్పాడు మహా.

ఆయనకి కృతజ్ఞతలు చెప్పుకుంటూ పరిగెత్తి నాలుగో వరుసలో వున్న రుబ్బురోలు చూశాను.

ఒక పెద్ద బండరాయికి మధ్యలో గొయ్యి చేశారు. పక్కనే ఒక బేస్‌బాల్ బేట్ వుంది. అది పచ్చడి బండన్నమాట. పాత్రం అనే వస్తువే లేదక్కడ.

ఒకవేళ పాత్రం లాంటిది దొరికినా అందులో ఎలా రుబ్బుతాం?

దానికి అంచులు లేవు! పెద్ద బండరాయీ, మధ్యలో అంచులు లేకుండా ఒక పెద్ద గొయ్యీ! అదీ రుబ్బురోలు!

చాలా నిరుత్సాహం కలిగింది దాన్ని చూడగానే. మహా దగ్గరికి వెళ్ళి మళ్ళీ పాత్రం తిప్పే నటన



## బిపాషా కూడా ఇక ఐటం సుందరే...

రెండేళ్ల క్రితం 'రాన్' సినిమాలో బిపాషా చేసిన డేర్ అండ్ బేర్ సీన్లు చూసి అంతా ఈ పిల్లకు ఉజ్వల భవిష్యత్తు వున్నదని ఆశీర్వదించేశారు. తరువాత వచ్చిన 'జిస్మ్' సినిమా చూసి ఏకంగా గురుపీఠం ఎక్కించేశారు. బిపాషా కూడా ఇక తను ఒడ్డున పడ్డట్టే అనుకుంది. కానీ ఇంతలో మేఘనానాయుడులు, మల్లికాషెరావత్‌లు, నెగార్ ఖాన్‌లు పుట్టగొడుగుల్లా వచ్చేసి తనకు మళ్లీ 'చింతా' మార్కు గొడుగు తొడిగారు. ఇప్పుడు తనకు అనుకున్నంతగా బేరాల్లేవు. లైటుండగానే హౌసు చక్కదిద్దుకోవాలనుకుంది కామోసు ఇప్పుడు తను కూడా ఐటం నెంబర్‌లకు తయారయిపోతోంది. బోనీ కపూర్ తీస్తున్న కొత్త సినిమా 'నో ఎంట్రీ'లో పబ్ డాన్సర్‌గా ఓ పాటలో అందాలను కనువిందుచేయబోతోంది. ఇందులో హీరోలు ముగ్గురినీ చిత్తుచేసే ఐటం నెంబర్ వుందిట. ముగ్గురు హీరోలను పడగొట్టాలంటే మరి ఆ డాన్సర్‌లో కొంచెం 'విషయం' వుండాలిగా. అందుకే ఈ ఏర్పాటు...

చేసి చూపించాను.

ఏం అర్థం అయి చచ్చిందో తెలియదుగానీ, "ఓ అదా! అది మా దగ్గర లేదు" అన్నాడు.

ప్రాణం వుసూరుమంది.

"పోనీ ఇంకే ఇండియన్ షాప్‌లోనన్నా దొరుకుతుందేమో చెప్పగలరా?" ఆశ చావక అడిగాను.

ఫలానా ఇండియన్ షాప్‌లో ప్రయత్నించి చూడమన్నాడు. పోలోమంటూ ఆ ఫలానా షాప్‌కి వెళ్ళాను.

ఆ షాపు తెలుగువాళ్ళు నడుపుతున్నారుట. రుబ్బురోలు తప్పకుండా కనబడుతుందని ఆశ కలిగింది.

ఆ షాపులో కూడా ఎంత వెదికినా లేదు. కేష్ కౌంటర్ దగ్గరున్నాయన్ని చక్కగా తెలుగులో అడుగుదాం అని ఎగురుకుంటూ వెళ్ళాను.

అక్కడున్న మనిషిని చూసి ఖంగుతిని పక్కకు తప్పుకున్నాను ఆయనకి కనబడకుండా. ఆయన ఎవరో కాదు! నా సాహితీ శత్రువు! వెబ్‌లో సాహిత్యం గురించి ఎడాపెడా వాదించుకుని, గట్టి శత్రువులైపోయాం. ఖాళీ చేతుల్తో ఇంటికొచ్చిన నన్ను చూసి వరలక్ష్మి ఒకటే నవ్వు!

"ఏదీ మీ రుబ్బురోలు? దిష్టితియ్యడానికి కుంకం నీళ్ళూ, పెట్టడానికి పసుపు, కుంకాలూ రెడీ చేశానే నేనూ!" అంటూ విరగబడి నవ్వింది.

"నవ్వు! ఇంకా నవ్వు! నవ్విన నాపచేనే పండుతుందన్న సామెత వినలేదా!" అంటూ మొహం ముడుచుకున్నాను.

అప్పటికీ పట్టు వదలని విక్రమార్కుడిలా న్యూజెర్సీలో వున్న మా పెద్దతోడల్లుడి కొడుకు, శ్యాంకి ఫోన్ చేశాను.

"ఏంటి బాబాయ్? అకస్మాత్తుగా ఫోను చేశారు?" అన్నాడా అబ్బాయి.

"అది కాదు శ్యామూ! నాకో రుబ్బురోలు కావాలి. పొత్రం కూడా కావాలి. మీ వూరి వేపు దొరుకుతుందిట. తెలుసా?" అని అడిగాను సీరియస్‌గా.

"రుబ్బురోలంటే తెలుసుగానీ, పొత్రం అంటే ఏమిటి బాబాయ్?" అమాయకంగా అడిగాడు శ్యాం.

హతవిధీ అనుకున్నాను.

ఓపిగ్గా ఆ అబ్బాయికి రుబ్బురోలూ, దాని అంచులూ, పొత్రమూ, పచ్చడి బండా అన్నీ వివరంగా చెప్పాను.

"అయిడియా వచ్చింది బాబాయ్ అదెలా వుంటుందో! ఇక్కడ సెటిల్ అయిన తెలుగు కుటుంబాలనడిగి కనుక్కుంటాను!" అని ఫోన్ పెట్టేశాడు.

శ్యాంతో మాట్లాడుతున్నంత సేపూ వరలక్ష్మి నవ్వుతూనే వుంది.

"రిటైర్‌మెంటు వయసొచ్చేసింది మీకు. అందుకే పనీ, పాటా లేక ఈ విపరీత బుద్దులు పుడుతున్నాయి" అంటూ వెక్కిరించింది.

"ఈ లోకం అంతా నవ్వితే నవ్వుగాక! ఎంత పరిహసించినా వదిలేది లేదు నా రుబ్బురోలుని!" అని నా మనసులో నేనే శపథం చేసుకున్నాను.

కొన్నాళ్ళు ఎదురు చూశాక ఆరోజు వచ్చింది ఫోను శుభవార్తని మోసుకుంటూ. నా ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. మా పెద్ద తోడల్లుడి కొడుకు నేను చెప్పిన స్పెసిఫికేషన్స్‌తో రుబ్బురోలూ, పొత్రం, పచ్చడిబండా సంపాదించి, గ్రౌండ్ మెయిల్లో పంపాడుట. కాలిఫోర్నియా రావడానికి ఓ పది రోజులు పడుతుందిట.

అప్పటినుంచీ రోజూ రుబ్బురోలు కల్లోకి వచ్చేది.

మెయిల్ మేన్ గంటు పెట్టుకున్న మొహంతో డెలివర్ చేసి వెళ్ళాడు అంత బరువున్న బాక్స్‌ని.

పిల్లాడి సాయంతో అది పెరట్లోకి మోసుకుపోయి బాక్సు ఓపెన్ చేశాను. చక్కటి రుబ్బురోలు ఎంతో అందంగా మెరిసిపోతూ వుంది. అచ్చు నేను కోరుకున్న విధంగానే వుంది. ప్రకృతిలో రుబ్బురోలు కన్నా అందమైన వస్తువు వుందంటే నమ్మే స్థితిలో నేను లేను. వరలక్ష్మి నవ్వుతుందనే భయంతో వూరుకున్నాను గానీ, మీదపడిపోయి రుబ్బురోలుని ముద్దెట్టేసుకోవాలనిపించింది ఎంతో గట్టిగా! బుజ్జిముండ!

కొన్నాళ్ళు ఎదురు చూశాక ఆరోజు వచ్చింది ఫోను శుభవార్తని మోసుకుంటూ. నా ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. మా పెద్ద తోడల్లుడి కొడుకు నేను చెప్పిన స్పెసిఫికేషన్స్‌తో రుబ్బురోలూ, పొత్రం, పచ్చడిబండా సంపాదించి, గ్రౌండ్ మెయిల్లో పంపాడుట. కాలిఫోర్నియా రావడానికి ఓ పది రోజులు పడుతుందిట.

నిగనిగలాడుతూ ముచ్చటగొలుపుతూ వుంది.

కవిత్వం రాసేవాళ్ళకి లంచాలిచ్చి నా రుబ్బురోలుపై కవిత్వం రాయించుకోవాలని విపరీతమైన కోరిక కలిగింది. ఆ ఆలోచన్ని ప్రస్తుతానికి వాయిదా వేసుకున్నాను.

తెలిసున్న వాళ్ళందరికీ ఫోన్లు చేసి చెప్పేశాను రుబ్బురోలు సంగతి.

"మొత్తానికి సాధించావు బావా! అందుకే నువ్వంటే నాకిష్టం" మెచ్చుకున్నాడు మా చిన్నబావ.

ఆ శనివారం డిన్నర్‌కి శ్రీలతగారి కుటుంబాన్నీ, మా చిన్నబావ కుటుంబాన్నీ పిలిచాము. రోట్లో చేసిన కందిపచ్చడి స్పెషల్ ఐటం ఆ విందులో.

వరలక్ష్మి అయితే సరిగ్గా వేయించదనే భయంతో నేనే దగ్గరుండి నాలుగ్గ్లాసుల కందిపప్పు ఓపిగ్గా వేయించుకున్నాను. ఇష్టమైన పని చేస్తున్నప్పుడు కష్టం తెలియదుగా! పప్పు చక్కా వేగాక ఎండు మిరపకాయలూ, జీలకర్రా వేసి ఒక్క నిముషం వేయించి, ఎండు మిరపకాయలు నల్లరంగులోకి రాకుండానే తీసేశాను. కందిపచ్చడి నల్లరంగులో వుంటే ఇష్టం లేదు నాకు. కావల్సినంత వుప్పేసుకుని పెరట్లో వున్న రుబ్బురోలు దగ్గరికి వెళ్ళాను.

ఆ తతంగం అంతా వరలక్ష్మి ఓరకంటితో గమనిస్తూనే వుందని నేనూ ఓరకంటితో గమనిస్తూనే వున్నాను. ఏమన్నా అంటే విరుచుకుపడతాననే భయంతో వూరుకుంది.

శంకరాభరణంలో సోమయాజులుగారిలా మడికట్టుకుని ఒక యజ్ఞం చేస్తున్న ఫీలింగ్ కలిగింది. నా మొహంలో మంచి వర్చస్సు వచ్చే వుంటుందని నాకు గట్టి నమ్మకం కూడా కలిగింది. నా చూపులో రుబ్బురోలు మీద భక్తి, శ్రద్ధలు తొణికిసలాడాయి.

బేక్‌యార్డులో వున్న హౌజ్‌లో రుబ్బురోలు శుభ్రంగా కడగడం మొదలుపెట్టాను. రుబ్బురోలు గుంట లోపలంతా గరుగ్గరుగ్గా వుంది.

"అదేమిటోయ్ రుబ్బురోలు గరుగ్గా వుంది మధ్య గుంటలో? మా కాకినాడలో రుబ్బురోళ్ళు నున్నగా వుండేవే గుంటలో?" బితుకుబితుగ్గా అడిగాను వరలక్ష్మిని.

వరలక్ష్మి ముక్కూ, మూతీ నలుపుకుని నవ్వాపుకుంది.

"కొత్తది కదండీ! అలాగే గరుగ్గా వుంటుంది. మీరు కొన్నాళ్ళు రుబ్బేసరికి మీ కాకినాడ రుబ్బురోలులా నున్నగా తయారవుతుంది. అప్పుడు ఆ పచ్చడి మీ మనవలకి కూడా పెట్టచ్చు!" అంటూ లోపలికి పారిపోయింది.

వరలక్ష్మిని పెళ్ళి చేసుకున్నందుకు నన్ను నేనే తిట్టుకున్నాను. ఆ పల్లెటూరి చదువురాని సంబంధం చేసుకున్నా బాగుండేదేమో. చక్కగా పచ్చళ్ళు రుబ్బిపెట్టేది. చదువుకున్న పట్నం అమ్మాయిని చేసుకున్నాను. నాచేత పచ్చళ్ళు చేయిస్తోందీవిడ. గొణుక్కుంటూ రుబ్బడం మొదలుపెట్టాను.

పొత్రం కదిలితేగా! చిన్నప్పుడు ఇంత కష్టంగా వున్నట్టు గుర్తులేదే! కిందటిసారి ఎప్పుడు రుబ్బురోట్లో రుబ్బానో గుర్తు చేసుకుందామని ప్రయత్నించాను. గుర్తొచ్చి ఛస్తేగా! ఏడేళ్ళయినట్టుంది. మద్రాసులో ఒకసారి గారెల పిండి రుబ్బాను.

తెచ్చిపెట్టుకున్న గాంభీర్యంతో ఇంట్లోకి తొంగి చూస్తూ అరిచాను.

"వరా! ఇలా ఒకసారి వస్తావా?"

ఆవిడ్ని బుట్టలో వెయ్యాలనుకున్నప్పుడే అలా ముద్దుగా పిలుస్తాను.

ఎప్పుడూ పడుతూనే వుంటుంది.

"మళ్ళీ ఏమయిందీ?" రుసరుసలాడుతూ వచ్చింది.

"పొత్రం తిరగడం లేదు. పప్పు బద్దలూ, మిరపకాయలూ అలాగే వున్నాయి. తప్పెక్కడ వుందీ?" అయోమయంగా కాస్త సిగ్గువిడిచి అడిగాను.

ఫక్కున నవ్వింది వరలక్ష్మి. ఈసారి నవ్వాపుకోడానికి ప్రయత్నించలేదు. నా అవతారం, ఆ రుబ్బురోలు, గట్రా వరలక్ష్మికి నవ్వు పుట్టించేవిగా తోచాయి.

వరలక్ష్మికి ఉచిత వినోదం కలగజేస్తున్నందుకు నాకూ సంతోషం కలిగింది కాస్త.

"నీళ్ళు చల్లండి కాస్త, కాస్త! పొత్రం బరువెక్కినప్పుడల్లా నీళ్ళు చల్లుతూ వుండండి!" లోపలికి పారిపోయింది.

నాలుక కొరుక్కుని నీళ్ళు చల్లుకుంటూ

రుబ్బటం మొదలుపెట్టాను. పాత్రం కదులుతూ వయ్యారంగా రుబ్బసాగింది. ఆ పాత్రం చూస్తే కవిత్వం పుట్టుకొచ్చింది నాకు. ఎన్ని వయ్యారాలో! చక్కగా ఒక ఫోటో తీయించుకుని, ఫోటో కవిత రాసేద్దామని వీరావేశం కలిగింది. మళ్ళీ వరలక్ష్మి ఎగతాళి భరించే శక్తి లేక వూరుకున్నాను.

గణేశ కౌత్వం పాడుకుందామని, ''ధి ధి తైం తం ధి ధి తై'' అని రెండు లైన్లు పాడగానే జబ్బ సలుపు మొదలయింది.

ఇంకొకప్పుడైతే వరలక్ష్మికి ఆ పని వదిలేసేవాడినే గాన, ఆరోజయితే నా ఆరంభ శూరత్వం గురించి రాత్రి భోయనాలకి వచ్చేవాళ్ళతో చెబుతుందని భయపడి మొత్తం రుబ్బుడు కార్యక్రమం అంతా నేనే కష్టపడి ఏడ్చుకుంటూ పూర్తి చేశాను. భీముళ్ళు గానీ ఈ పాత్రాన్ని తిప్పలేరనిపించింది.

వరలక్ష్మి మళ్ళీ పర్యవేక్షించడానికి వచ్చింది. నేను పరీక్షా ఫలితంకోసం ఎదురుచూసే విద్యార్థి లాగా వినయంగా చూశాను వరలక్ష్మి ముఖంలోకి.

''బాగానే నలిగిందే! ఇంక తీసెయ్యండి చాలు!'' అక్కడే నిల్చుంది.

విజయగర్వంతో పచ్చడిని ఒక గిన్నెలోకి ఎత్తాను. హోజ్‌తో రుబ్బురోలు శుభ్రంగా కడిగేసి పాత్రం గుంటలో పెట్టేశాను. పాత్రాన్ని విడిగా పెడితే పార్వతీ, పరమేశ్వరులని విడదీసినంత పాపం అట. చిన్నతనంలో అనేవారు ఆ మాటలు.

మంచి ఘుమఘుమలాడే పోపు వేశాను పచ్చడిలో. ఆ పోపులో రుచికర మైన ఇంగువ వెయ్యడం మర్చిపోలేదు. బంగారు రంగులో మెరిసిపోతూ వుంది రోటి కందిపచ్చడి. వేలితో తీసి నాలిక్కి రాసుకున్నాను కాస్త. ఆహా! రుచి అద్భుతం!

ఇంకేం! నా సంతోషానికి పట్టపగ్గాల్లేవు. నా ప్రయోగం సక్సెస్ అయినందుకో, తనకు రుబ్బే పని తప్పినందుకో తెలియదుగానీ, వరలక్ష్మి మొహంలో కూడా సంతోషం కనపడింది.

రాత్రి అతిథులందరూ విచ్చేశారు. ముందరగా పిల్లలని తినెయ్యమన్నాము.

''ఆ పచ్చడి కారం బాబూ!'' అంటూ పిల్లలెవరూ కందిపచ్చడి ముట్టుకోకుండా భోయనాలు కానిచ్చారు.

''ఎద్దుకేం తెలుస్తుంది పిజ్జా రుచి'' అని నా మనసులో నేనే పిల్లలందర్నీ తిట్టుకున్నాను. చెప్పాలంటే వాళ్ళు తినకపోతే పచ్చడి మిగులుతుంది కదా అని సంతోషం వేసింది.

ఇంక పెద్దాళ్ళం అందరం మొదలు పెట్టాం భోజనాలు.

మా చిన్నబావనీ, శ్రీలతగారినీ కంది పచ్చడితో భోజనం మొదలు పెట్టమని కోరాను.

వాళ్ళిద్దరూ చిరునవ్వులతో పచ్చడి అన్నంలో కలుపుకుని కాస్త నెయ్యి వేసు కున్నారు. ''పచ్చడి ఇంకా నలగాలండీ!'' అన్నారు శ్రీలతగారు పచ్చడి అన్నంలో కలుపుతూ.

వరలక్ష్మీ, శ్రీలక్ష్మిగారి భర్తా, మా చిన్నబావ భార్యా వాళ్ళిద్దరి వేపే కుతూహలంగా చూస్తున్నారు ఏమంటారా అని. నేను అప్పటికే కాస్త రుచి ఒక్కసారి చూశాను కాబట్టి ధైర్యంగా, నమ్మకంగా వాళ్ళవేపు చూస్తూ వున్నాను.

పచ్చడి రుచి నాలిక్కి తగలగానే వాళ్ళిద్దరి మొహాలు వికసించాయి.

విజయగర్వంతో చూశాను నేను.

నమలడం మొదలుపెట్టగానే గరగరమని శబ్దాలు వచ్చాయి వాళ్ళ నోట్లోంచి.

''అబ్బా!'' అంటూ దవడ పట్టుకున్నారు శ్రీలతగారు.

''అమ్మో! చచ్చాను బావా!'' అంటూ మా చిన్నబావ పెరట్లోకి పరిగెత్తాడు.

ఏం జరిగిందో అర్థం గాక, అయోమయంగా చూశాను వాళ్ళిద్దరినీ.

''రాళ్ళండీ! రాళ్ళు! పచ్చడినిండా గరగరమని రాళ్ళు!'' శ్రీలతగారు రాయి నమిలిన బాధతో అన్నారు.

ఆవిడ కూడా పెరట్లోకి పరిగెత్తారు.

''రాళ్ళేమిటండీ?'' అర్థంకాక అడిగాను.

''అయ్యో! కొత్త రుబ్బురోట్లో పచ్చడి చేసినట్టున్నారు. కొత్తలో గరుగ్గా వుండి ఇసక వస్తుంది. కొన్నాళ్ళ వరకు బియ్యం రుబ్బాలి'' నెత్తి కొట్టుకుంటూ చెప్పారు.

''మరి నాకెప్పుడూ చెప్పారు కారేం ఆ సంగతి? మా కాకినాడలో ఎప్పుడూ కొత్త రుబ్బురోలు కొనలేదు. నాకా సంగతి తెలీదు'' తెల్లబోతూ అన్నాను.

''రుబ్బురోలు అంటూ గంతులేస్తే మీకన్నీ తెలుసనుకున్నాను. మీరింత వెర్రి మొహం అని నాకేం తెలుసూ?'' నవ్వుతూ అన్నారావిడ.

''బావా! పంటికి ఏదో అయింది'' అన్నాడు చెంప పట్టుకుంటూ చిన్నబావ.

నేను మొహం వేలాడేసుకున్నాను.

మిగిలిన ముగ్గురూ ఒకటే నవ్వడం!

ఆ కొత్త రుబ్బురోలు ఎప్పటికి నున్నగా అయ్యేనో, ఎప్పటికి నేను కందిపచ్చడి తినగలిగేనో!

రోటి రాళ్ళ కందిపచ్చడి మొత్తం వదిలేసి, భోజనాలు కానిచ్చాం. ఆ రాత్రి నామీద పేలిన జోకులు అన్నీ, ఇన్నీ కావు.

''ఏమండోయ్! కొంపలంటుకున్నాయ్! లేవండి!'' అంటూ మర్నాడు పొద్దున్నే నిద్ర లేపింది వరలక్ష్మి.

నిద్ర మత్తు వొదలక, అరమోడ్పు కళ్ళతో, ''ఏమిటీ?'' అన్నాను.

''మీ చిన్నబావ డెంటిస్ట్ బిల్లు పంపాడు పొద్దున్నే. పేపరు తెద్దామని బయటకి వెళితే, తలుపుకి అంటించి వుంది ఈ బిల్లు. నూట పది డాలర్లయిందిట బిల్లు!'' కంగారు, కంగారుగా అంది.

అంతే! మత్తు వొదిలిపోయి దిగులు పట్టుకుంది. మాయదారి కందిపచ్చడి ఖర్చు ఇంకొక నూటపది డాలర్లా!

కళ్ళు నలుపుకుని బిల్లు పరీక్షగా చూశాను. శనివారం రాత్రి కొట్టు తెరిచిన డెంటిస్ట్ ఎవరా అని అనుమానం వేసింది.

తీరా చూస్తే, అది నెలరోజుల కింద బిల్లు! డేట్ స్పష్టంగా వుంది.

హమ్మ! ప్రాణం తేరుకుంది!



## అందాల 'మహిమ'

మహిమాచౌదరికి మొదటినుంచి కెరీర్ మీద సరయిన శ్రద్ధలేదు. ఆ లోపం ఇప్పుడామెను బాగా కుంగదీస్తోంది. తన తరంవాళ్ళంతా పేరూ, డబ్బూ కూడా బాగానే వెనకేసుకున్నా తను మాత్రం రెంటికీచెడ్డ రేవడి అయింది. 'ఏ తేరా ఘర్ ఏ మేరా ఘర్' సినిమాలో తనకు మంచి పేరువచ్చినా లియాండర్ మోజులో నిర్మాతలు ఎవరికీ అందుబాటులో లేకుండా పోయింది. ఇప్పుడు పేస్‌తో ఆమె ప్రేమాయణం అలనాటి కథ అయిపోయింది. ఇటు కుర్రపిల్లలను చూస్తే యమా ఫాస్ట్‌గా దూసుకుపోతున్నారు. మరి వాళ్లతో పోటీపడాలంటే తనూ బరిలోకి దిగాలిసిందే. రాబోయే సినిమా 'చెస్'లో మహిమ కూడా తన అందాల మహిమ ప్రదర్శించబోతున్నది. అందులో ఆమెకు అనుపమ్ ఖేర్‌తో సుదీర్ఘ ముద్దు సన్నివేశం వుంది. అలాగే హీరో డినో మోరియాతో కూడా కొన్ని వేడివేడి సీన్లు వున్నాయి.